February -2019



సాక్షి 20/20

హోమ్ కంపోస్ట్ తయారీపై శిక్షణ

తిరుపతి కల్చరల్: రాస్ సేవా నిలయంలో గురువారం రాస్ సిబ్బందికి హోమ్ కంపోస్ట్ తయారీపై శిక్షణ ఇచ్చారు. తిరుపతి నగర పాలక సంస్థ సహకారంతో స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా చేపట్టిన ఈ శిక్షణలో తడి, పొడి చెత్తను వేరుచేసి తడి చెత్తతో హోమ్ కంపోస్ట్ తయారుచేసే విధానంపై రాస్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త పద్మజ శిక్షణ ఇచ్చారు. కేవీకే డైరెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అన్నారు. స్వచ్ఛ తిరుపతిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఇప్పటి వరకు సుమారు ఐదు వేల మందికి ఈ శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు. హోమ్ కంపోస్ట్ తయారీ, వినియోగాలపై అవగాహన కల్పించారు. రాస్ డైరెక్టర్ నగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి 26/30

పెసర సాగుపై రైతులకు అవగాహన

అవగాహన కల్పిస్తున్న రాస్ కృష్ణి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు

నింద్ర, ఫిబ్రవరి 11: పెసర సాగుపై మండలంలోని ఆత్మరు పంచాయతీ మంగళగిరి కండ్రికలో రైతులకు తిరుపతి రాస్ కృషి విజ్ఞాన కేంద్రం ప్రతినిధులు సోమవారం అవగాహన కల్పించారు. సాగులో కలుపు మందులు, జీవన ఎరువులను అందజేశారు. ఆకు ముడత పురుగు నవారణకు పురుగు మందులను సరఫరా చేశారు. ప్రస్తుతం పెసర పంట కోత దశలో ఉండడంతో రాస్ కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ దివ్య రామ్‌కుమార్ క్షేత్రస్థాయిలో క్షేత్ర దినోత్సవం, పొలంబడి కార్యక్రమం జరిగింది. ప్రకృతి వ్యవసాయం ఆవశ్యకతను వివరించారు. వ్యవసాయాధికారి యామిని పాల్గొన్నారు.

సాక్షి 11/28

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడి

రైతులకు సూచనలు ఇస్తున్న అధికారులు

నింద్ర: ప్రకృతి వ్యవసాయంతో ఎంపీ కంభీరంలో రైతులు మెరుగయిన పాసి పేరొందారు. ఆ పాసింలో రాస్-కృషివిజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శాస్త్రవేత్త దివ్య మాట్లాడుతూ.. అధికదిగుబడి పంటగా పెసర పంట సాగు చేయడంతో పాటు ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు సాధించవచ్చు అని అన్నారు. పెసర పంటలో కలుపు నివారణ, సస్యరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు ఇచ్చారు. జీవనవనువులు వాడడం వల్ల భూసారం తగ్గుతుంది. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి యామిని, గ్రామ రైతులు పాల్గొన్నారు.

పాత్కాల్ మంచి ప్రా

హోం కంపోస్టు తయారీపై అవగాహన అవసరం

మహిళలకు అవగాహన కల్పిస్తున్న రాస్ కేవీకే శాస్త్రవేత్త పద్మజ

తిరుపతి (గ్రామీణ), న్యూస్‌టుడే: హోం కంపోస్టు తయారీపై మహిళలు అవగాహన పెంచుకోవాలని రాస్ కేవీకే శాస్త్రవేత్త పద్మజ అన్నారు. స్థానిక రాస్ ప్రధాన కార్యాలయంలో హోం కంపోస్టు తయారీపై నగరపాలక సంస్థ సహకారంతో మహిళలకు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా తడి చెత్త, పొడిచెత్తను వేరుగా చేసి హోం కంపోస్టు తయారు చేసుకునే విధంగా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రజలు ఆర్గానిక్ కూరగాయలు పండించడానికి ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో రాస్ సంచాలకులు నాగరాజు, కేవీకే సంచాలకులు శ్రీనివాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రైతు జీవనప్రమాణం పెంచేలా వ్యవసాయ విధానం

- రాస్ కేవీకే ప్రత్యేక గుత్తా మురళీకృష్ణ

రేణిగుంట : దిన్న వర్షాలు రైతుల జీవన ప్రమాణం పెంచేయడు అవుతున్న వ్యవసాయ విధానాన్ని రూపొందించి వ్యవసాయ గుత్తా మురళీకృష్ణ అన్నారు. రేణిగుంట మండలం రాయుడు పంచాయతీ రాస్ కేవీకే ప్రత్యేక ఆధ్వర్యంలో 'శాస్త్రీయ సలహా మండలి' సమావేశం జరిగింది. ఇందు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సాగు ఖర్చు తగ్గించి రైతులు లాభాలు పొందడానికి రాస్ కేవీకే ద్వారా వ్యవసాయ సలహాలు, సూచనలు ఇస్తున్నామని చెప్పారు. ఈ సంవత్సరం మార్చి 31 వరకు ఈ కార్యక్రమాలు కొనసాగుతాయని, ఆ తర్వాత కూడా రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు ఇస్తామని తెలిపారు. రాస్ కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ.. రాస్ కేవీకే ద్వారా రైతులకు అందిస్తున్న సలహాలు, సూచనలు, వాటి ఫలితాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంటమోలజిస్ట్ డాక్టర్ రమాదేవి, ఎక్స్‌టెన్షన్ శాస్త్రవేత్త డాక్టర్ ఎం.వి.ఎస్.ఎన్.ప్రసాద్, ఎస్.ఎం.ఎస్ (ఎక్స్‌టెన్షన్) డాక్టర్ ఎం.ఎస్.ఎన్.ప్రసాద్, ఎస్.ఎం.ఎస్ (ఎంటమోలజీ